# బీఆర్ఎస్ హయాంలో మైనార్టీలకు పెద్దపీట

- మరోసారి ఆశీర్వదించి మీకు సేవ చేసే అవకాశం ఇవ్వండి
- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి
- ఘనంగా మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం
- బీఆర్ఎస్‌లో చేరిన పెబ్బేరు మండల నాయకులు

వనపర్తి టౌన్, నవంబర్ 1: సీఎం కేసీఆర్ మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేశారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్‌హాల్‌లో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. మైనార్టీల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ గురుకులాలను ప్రారంభించిందని గుర్తుచేశారు. వనపర్తి జిల్లాలో మైనార్టీల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లింల అభ్యున్నతికి షాదీముబారక్, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు అందజేస్తున్నామన్నారు. మైనార్టీల్లో పేదరికం ఉండకుండా ఉన్నతంగా ఎదగాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు. ఒకప్పుడు పొట్ట చేతపట్టుకని వలసలు వెళ్లేవారని ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయన్నారు. జిల్లాకు ప్రాజెక్టుల ద్వారా సాగునీరు తీసుకురావడంతో వ్యవసాయ రంగం, దాన్ని అనుబంధ రంగాలు పెరిగి వలసలు తగ్గిపోయాన్నారు. ముస్లింలు రాజకీయంగా ఎదగాలన్నదే మాఆశ అని, అన్ని స్థాయిల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, భవిష్యత్‌లో ఎమ్మెల్యేలు కూడా కావాలని ఆయన ఆకాంక్షించారు. మరోసారి ఆశీర్వదించి సేవ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. అంతకుముందు కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు 50 ఏండ్లపాటు ముసింల ఓట్లు వాడుకొని పదవులు అనుభవించారని, మెకానిక్ కొడుకు మెకానిక్ లాగా ఉన్నారు తప్పా బాగుపడలేదని, కానీ నేడు తెలంగాణ ఏర్పాటయ్యాక మెకానిక్ కొడుకు ఇంజినీరింగ్‌గా ఎదగాలన్న ఆకాంక్షతోనే మైనార్టీ గురుకులాలను తీ సుకొచ్చారని గుర్తుచేశారు. ఇప్పటి వర కు నియోజకవర్గంలో షాదీముబారక్ పథకంలో ఇప్పటికి వరకు 14వేల చెక్కు లు, ముస్లిం అభివృద్ధికి రూ.2,200 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇతర పార్టీల నేతలు ఓట్లు అడిగినప్పుడు ఇవ న్నీ చెప్పాలన్నారు. ముస్లిం లు మరోసా రి ఆశీర్వదించి మంత్రి నిరంజన్‌రెడ్డికి భారీ మెజార్టీని ఇవ్వాలని ఆకాంక్షించా రు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్, కౌన్సిలర్లు సమ్మద్, నాయకులు గులాం ఖాదర్, వాహిద్ , జహంగీర్, ఇమ్రాన్, సర్దార్‌ఖాన్, ఉస్మాన్, మునిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న అయ్యవారి పల్లి, శేరుపల్లి గ్రామ నాయకులు



సమ్మేళనానికి హాజరైన మైనార్టీ నాయకులు

### నిరంతర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

వనపర్తి, నవంబర్ 1 : నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి, శేరుపల్లి గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన 50మంది నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ముందుగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమళ్ల అశోక్, పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి, శేరుపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ కౌన్సిలర్ సంధ్యామన్యంయాదవ్

## అభివృద్ధికి అండగా నిలవాలి

- పేదలకు మంచి జరగాలంటే కేసీఆరే సీఎం కావాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కౌన్సిలర్‌తో పాటు వంద మంది నాయకులు

కొత్తకోట, నవంబర్ 1 : అభివృద్ధి, సంక్షేమం రెండు పోటీ పడుతున్నాయని , ప్రజలు అభివృద్ధికి అండగా నిలవాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పామాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాకముందు గ్రామాల పరిస్థితి, ప్రస్తుత పరిస్థితి తేడా చూసుకొని ప్రగతికి తోడు నిలవాలన్నారు. సీఎం కేసీఆర్ మరోసారి విజయం సాధిస్తే రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. పని చేసే కేసీఆర్‌కు ఓటు వేయాలా, పని చేయని కాంగ్రెస్ ఓటు వేయాలా అనేది మీరు ప్రశ్నించుకోవాలన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ప్రతి కార్యకర్త 30రోజులపాటు శ్రమించాలని, ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. లబ్ధిపొందిన కుటుంబం కేసీఆర్ వెంట ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 6న దేవరకద్రలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలన్నారు. పేదలకు రైతులకు మంచి చేయాలంటే కేసీఆర్ వైపు నిలువలన్నారు.

### ఆలయంలో ప్రత్యేక పూజలు

మండలంలోని పామాపురంలోని భక్త ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆయన సతీమణి ఆల మంజుల, తల్లి ఆల వరలక్ష్మి, కూతురు ఆల ప్రీతి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### బీజేపీలో మనస్తాపానికి గురయ్యా

బీజేపీలో మనస్తాపానికి గురయ్యాను.. విసుగు చెంది వార్డును అభివృద్ధి చేయాలని సంకల్పంతో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు కొత్తకోట పట్టణానికి చెందిన ఐదో వార్డు కౌన్సిలర్ సంధామన్యంయాదవ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంటి వద్ద కౌన్సిలర్‌తోపాటు వంద మంది పట్టణ పార్టీ అధ్యక్షుడు బాబురెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. రాష్ట్రం, నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో తిరుపతయ్య, కుమార్, మొగులయ్య, కొల్లం, లక్ష్మణ్, మన్యం, నరేందర్‌యాదవ్, సత్యమ్మతోపాటు మరో 90 మంది చేరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జెడ్పీవైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంతమౌనిక, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, పద్మావతమ్మ, కౌన్సిలర్లు కొండారెడ్డి, రాములుయాదవ్, రామ్మోహన్ రెడ్డి, సంధ్య, పద్మ, తిరుపతయ్య, ఖాజామైనుద్దీన్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్,కోఆప్షన్ సభ్యులు మిసేక్, వహీద్, కొంతం వాసుదేవారెడ్డి, కొండారెడ్డి, భీంరెడ్డి,అయ్యన్న, భాస్కర్, బాలకృష్ణ, ప్రశాంత్, శంకర్‌యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, యాదయ్యసాగర్, బాలకృష్ణారెడ్డి, ప్రసన్నలక్ష్మి, శ్రీనూజీ, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిపి నమ్మకాన్ని నిలబెట్టాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- పీవోలు, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ

వనపర్తి, నవంబర్ 1 : ఎన్నికల ప్రక్రియపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేది అధికారులదేనని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో పీవోలు, ఏపీవోలకు నిర్వహిస్తున్న మొదటి విడుత శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా,పారదర్శకంగా నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. పీవో, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణకు కావాల్సిన శిక్షణ అందిస్తున్నామని, ప్రిసైడింగ్ ఆఫీసర్ అన్ని నిబంధనలు తెలుసుకొని ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న తప్పుచేయకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పీవో, ఏపీవోలు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఎన్నికలపై ఉన్న ప్రజలు విశ్వాసాన్ని నిలబెట్టాలనే సంకల్పంతో పనిచేయాలని సూచించారు. ఏ చిన్న తప్పు జరిగినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సివస్తుందన్నారు. అందుకే ఎన్నికల నియమాళి, నిబంధనలు బాగా ఆకళింపు చేసుకోవాలన్నారు. చిన్న అనుమానం ఉన్నా శిక్షణలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. అంతకుముందు బాలికల ఉన్నత పాఠశాలలో ఉద యం 410మందికి, మధ్యాహ్నం 500 మంది పీవో, ఏపీవోలకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్, నోడల్ అధికారి ట్రైనింగ్ అండ్ మేనేజ్‌మెంట్ అధికారి సుషిత, నోడల్ అధికారి ఈవీఎం మేనేజ్‌మెంట్, అధికారులు మల్లికార్జున్ పాల్గొన్నారు.

### ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని సంబంధిత అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఐడీఓసీలోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వ్యయ కమిటీ, అబ్జర్వర్, తనిఖీ బృందాలతో నిర్వహించిన సమావేశానికి కలెక్టర్ హాజరై సమీక్ష నిర్వహించారు. చెక్ పోస్టల వద్ద వాహనాలను తనిఖీ చేసే సమయంలో వీడియో కవరేజ్ చేయాలన్నారు. జిల్లాలోని రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చులు తదితర విషయాలపై దృష్టిసారించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధ నలను అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు అమలుకు ఎఫ్ఎస్‌టీ, ఎస్‌టీ, వీఎస్‌టి బృందాలు కీలకమైనన్నారు. జిల్లాలో ఎవరైనా రూ.50వేలకు మించిన మొత్తాన్ని ఎలాంటి ఆధారం లేకుండా తీసుకెళ్తున్న సమయంలో ఆ డబ్బులు వీడియో కవరేజ్‌తో సీజ్ చేయాలన్నారు. అంతకుమించి పదిపక్షల వరకు డబ్బులు తీసుకొని వెళ్తుంటే డబ్బులు వెంటనే సీజ్ చేసి ఇన్‌కమ్ టాక్స్ అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకు అధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, ఆర్డీవో పద్మావతి, సీహెచ్ వెంకటేశ్వర్లు, వ్యయ మానిటరింగ్ కమిటీ, నోడల్ అధికారులు, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ బృందాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల నియమావళి పై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

## భారీ మొసలి పట్టివేత

- జూరాల ప్రాజెక్టులో వదిలిన స్నేక్ సొసైటీ సభ్యులు

అమరచింత, నవంబర్ 1 : చెరువులోంచి రోడ్డుపైకి వచ్చిన భారీ మొసలిని ఇద్దరు యువకులు బంధించిన ఘటన మంగళవారం అర్ధరాత్రి పట్టణ శివారులోని చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం ఇద్దరు యువకులు బైక్‌పై వెళ్తుండగా రోడ్డుపైకి భారీ మొసలి రావడంతో యువకులు తాళ్లతో దానిని బంధించి ఎస్సై జగన్‌మోహన్ సమాచారం అందజేశారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి డీఎఫ్‌వోకు సమాచారమిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అమరచింత పెద్ద చెరువులో చాలా రోజులుగా రెండు, మూడు భారీ మొసళ్లు సంచరిస్తూ గెదేలు, గొర్రెలు, మేకలను చంపుతున్నాయని పశువుల కాపారుల నుంచి తమకు సమాచారం ఉందన్నారు. కాగా మంగళవారం అర్ధరాత్రి అమరచింత పెద్ద చెరువు నుంచి 11, 32 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మీదుగా పది అడుగుల పొడవు, మూడు క్వింటాల్‌కు పైగా బరువు ఉన్న భారీ మొసలి రోడ్డు దాటుతుండగా పాంరెడ్డిపల్లెకు బైక్‌పై వెళ్తున్న వాల్మీకి రాజు, వెంకటేశ్ తాళ్లతో దానిని బంధించి మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్, పోలీసులకు సమాచారం అందించారన్నారు. డీఎఫ్‌వో ఆదేశాల మేరకు స్నేక్ సొసైటీ సభ్యులు కృష్ణసాగర్, గోపాల్, నరేందర్ అమరచింతకు చేరుకొని మొసలిని యువకుల సాయంతో వాహనంలో తీసుకెళ్లి మండలంలోని జూరాల ప్రాజెక్టులో వదిలివేశారు.



మొసలిని తాళ్లతో బంధించిన యువకుడు